# సంఖ్యా కాండము 4వ అధ్యాయము

## కహాతీయుల సేవ

1 యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను 2 – నీవు లేవీయులలో కహాతీయులను వారి వారి వంశములచొప్పునను
వారి వారి పితరుల కుటుంబముల చొప్పునను 3 ముప్పది యేండ్లు మొదలుకొని, యేబది యేండ్లవరకు ప్రాయము కలిగి, ప్రత్యక్షపు
గుడారములో పనిచేయుటకు సేనగా చేరగలవారందరి సంఖ్యను వ్రాయించుము. 4 అతి పరిశుద్ధమైన దాని విషయములో ప్రత్యక్షపు
గుడారమునందు కహాతీయులు చేయవలసిన సేనయేదనగా 5 దండు ప్రయాణమైనప్పుడుత అహరోనును అతని కుమారులును
లోపలికి వచ్చి అడ్డతెరను దించి దానితో సాక్ష్యపు మందసమును కప్పి 6 దానిమీద సముద్రవత్సల చర్మమయమైన కప్పునువేసి దాని
మీద అంతయు నీలవర్ణముగల బట్టను పరచి దాని మోతకఱ్ఱలను దూర్చవలెను. 7 సన్నిధి బల్లమీద నీలిబట్టను పరచి దాని మీద
గిన్నెలను ధూపార్తులను పాత్రలను తర్పణపాత్రలను ఉంచవలెను. నిత్యముగా ఉంచవలసిన రొట్టెలును దానిమీద 8 దానిమీద
సముద్రవత్సల చర్మపు కప్పువేసి దాని మోతకఱ్ఱలను దూర్చవలెను. 9 మరియు వారు నీలిబట్టను తీసికొని దీపవృక్షమును దాని
ప్రదీపములను దాని కత్తెర చిప్పలను దాని సేవలో వారు ఉపయోగపరచు సమస్త తైలపాత్రలను కప్పి 10 దానిని దాని ఉపకరణము
లన్నిటిని సముద్రవత్సల చర్మమయమైన కప్పులో పెట్టి దండెమీద ఉంచవలెను. 11 మరియు బంగారుమయమైన బలిపీఠముమీద
నీలిబట్టనుపరచి సముద్రవత్సల చర్మముతో దానిని కప్పి దాని మోతకఱ్ఱలను దూర్చవలెను. 12 మరియు తాము పరిశుద్ధ స్థలములో
సేవచేయు ఆ ఉపకరణములన్నిటిని వారు తీసికొని నీలిబట్టలో ఉంచి సముద్రవత్సల చర్మఉతో కప్పి వాటిని దండెమీద పెట్టవలెను.
13 వారు బలిపీఠపఉ బూడిద యెత్తి దానిమీద ధూమ్రవర్ణముగల బట్టను పరచి 14 దానిమీద తమ సేవోపకరణములన్నిటిని,
అనగా ధూపార్తి ముండ్లుగరిటెలు గిన్నెలునైన బలిపీఠపు ఉపకరణములన్నిటిని దానిమీద పెట్టి, సముద్రవత్సల చర్మమయమైన కప్పును
దానిమీద పరచి, దాని మోతకఱ్ఱలను తగలింపవలెను. 15 దండు ప్రయాణమైనప్పుడు అహరోనును అతని కుమారులును పరిశుద్ధ
స్థలమును పరిశుద్ధస్థలముయొక్క ఉపకరణములన్నిటిని కప్పుట ముగించిన తరువాత కహాతీయులు దాని మోయ రావెలను. అయితే
వారు చావకయుండునట్లు పరిశుద్ధమైనదానిని ముట్టకూడదు. ఇవి ప్రత్యక్షపు గుడారములో కహాతీయుల భారము. 16 యాజకుడగు
అహరోను కుమారుడైన ఎలియాజరు పై విచారణలోనికి వచ్చునవి ఏవనగా – దీపతైలము పరిమళ ధూపద్రవ్యములు నిత్యనైవేద్యము
అభిషేక తైలము.మందిరమంతటి పైవిచారణ పరిశుద్ధస్థలములోనేమి, దాని ఉపకరణములలోనేమి, దానిలోనున్న అంతటి పైవిచారణయు
అతని భారము. 17 మరియు యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను 18 – మీరు కహాతీయుల గోత్రకుటుంబములను
లేవీయులలోనుండి ప్రత్యేకింపకుడి. 19 వారు అతి పరిశుద్ధమైనదానికి సమీపించినప్పుడు వారు చావక బ్రదికియుండునట్లు మీరు
వారినిగూర్చి చేయవలసినదేదనగా – అహరోనును అతని కుమారులును లోపలికి వచ్చి ప్రతివానికి వాని వాని పనియు వాని వాని
బరువును నియమింపవలెను. 20 వారు చావకయుండునట్లు పరిశుద్ధస్థలమును రెప్పపాటు సేపైనను చూచుటకు లోపలికి రాకూడదు.

**Numbers 4**: ***The Levites' service. The duties of the Kohathites*** 4:1 And the LORD spake unto Moses
and unto Aaron, saying, 4:2 Take the sum of the sons of Kohath from among the sons of Levi, after their families, by the house of
their fathers, 4:3 From thirty years old and upward even until fifty years old, all that enter into the host, to do the work in the
tabernacle of the congregation. 4:4 This *shall be* the service of the sons of Kohath in the tabernacle of the congregation, *about* the
most holy things: 4:5 And when the camp setteth forward, Aaron shall come, and his sons, and they shall take down the covering
vail, and cover the ark of testimony with it: 4:6 And shall put thereon the covering of badgers' skins, and shall spread over *it* a
cloth wholly of blue, and shall put in the staves thereof. 4:7 And upon the table of shewbread they shall spread a cloth of blue,
and put thereon the dishes, and the spoons, and the bowls, and covers to cover withal: and the continual bread shall be thereon:
4:8 And they shall spread upon them a cloth of scarlet, and cover the same with a covering of badgers' skins, and shall put in the
staves thereof. 4:9 And they shall take a cloth of blue, and cover the candlestick of the light, and his lamps, and his tongs, and his
snuffdishes, and all the oil vessels thereof, wherewith they minister unto it: 4:10 And they shall put it and all the vessels thereof
within a covering of badgers' skins, and shall put *it* upon a bar. 4:11 And upon the golden altar they shall spread a cloth of blue,
and cover it with a covering of badgers' skins, and shall put to the staves thereof: 4:12 And they shall take all the instruments of
ministry, wherewith they minister in the sanctuary, and put *them* in a cloth of blue, and cover them with a covering of badgers'
skins, and shall put *them* on a bar: 4:13 And they shall take away the ashes from the altar, and spread a purple cloth thereon: 4:14
And they shall put upon it all the vessels thereof, wherewith they minister about it, *even* the censers, the fleshhooks, and the
shovels, and the basons, all the vessels of the altar; and they shall spread upon it a covering of badgers skins, and put to the staves
of it. 4:15 And when Aaron and his sons have made an end of covering the sanctuary, and all the vessels of the sanctuary, as the
camp is to set forward; after that, the sons of Kohath shall come to bear *it:* but they shall not touch *any* holy thing, lest they die.
These *things are* the burden of the sons of Kohath in the tabernacle of the congregation. 4:16 And to the office of Eleazar the son
of Aaron the priest *pertaineth* the oil for the light, and the sweet incense, and the daily meat offering, and the anointing oil, *and*

the oversight of all the tabernacle, and of all that therein *is,* in the sanctuary, and in the vessels thereof. 4:17 And the LORD spake unto Moses and unto Aaron, saying, 4:18 Cut ye not off the tribe of the families of the Kohathites from among the Levites: 4:19 But thus do unto them, that they may live, and not die, when they approach unto the most holy things: Aaron and his sons shall go in, and appoint them every one to his service and to his burden: 4:20 But they shall not go in to see when the holy things are covered, lest they die. .

## గెర్షోనీయుల సేవ

21 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 22 – గెర్షోనీయులను వారివారి పితరుల కుటుంబముల చొప్పునను వారివారి వంశముల చొప్పునను లెక్కించి సంఖ్యను వ్రాయుంచుము. 23 ముప్పదియేండ్లు మొదలుకొని యేబదియేండ్లు వరకు వయస్సు కలిగి ప్రత్యక్షపు గుడారములో సేవచేయుటకు సేనలో పనిచేయ చేరువారందరిని లెక్కింపవలెను. 24 పనిచేయుటయు మోతలు మోయుటయు గెర్షోనీయుల సేవ; 25 వారు మందిరముయొక్క తెరలను ప్రత్యక్షపు గుడారమును దాని కప్పును దానిపై నున్న సముద్ర వత్సల చర్మమయమైన పైకప్పును ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారపు తెరను ప్రాకార తెరలను 26 మందిరము చుట్టును ఉండు ప్రాకారపు గవిని ద్వారపు తెరలను వాటి త్రాళ్లను వాటి సేవా సంబంధమైన ఉపకరణములన్నిటిని వాటికొరకు చేయబడినది యావత్తును మోయుచు పనిచేయుచు రావలెను. 27 గెర్షోనీయుల పని అంతయు, అనగా తాము మోయు వాటినన్నిటిని చేయు పనియంతటిని అహరోను యొక్కయు అతని కుమారుల యొక్కయు నోటిమాట చొప్పున జరుగవలెను. వారు జరుపువాటి నన్నిటిని జాగ్రత్తగా చూచు కొనవలెనని వారికి ఆజ్ఞాపింపవలెను. 28 ప్రత్యక్షపు గుడారములో గెర్షోనీయులయొక్క పనియిది; వారు పనిచేయుచు యాజకుడగు అహరోను కుమారుడైన ఈతామారు చేతిక్రింద నుండవలెను

***The duties of the Gershonites*** 4:21 And the LORD spake unto Moses, saying, 4:22 Take also the sum of the sons of Gershon, throughout the houses of their fathers, by their families; 4:23 From thirty years old and upward until fifty years old shalt thou number them; all that enter in to perform the service, to do the work in the tabernacle of the congregation. 4:24 This *is* the service of the families of the Gershonites, to serve, and for burdens: 4:25 And they shall bear the curtains of the tabernacle, and the tabernacle of the congregation, his covering, and the covering of the badgers' skins that *is* above upon it, and the hanging for the door of the tabernacle of the congregation, 4:26 And the hangings of the court, and the hanging for the door of the gate of the court, which *is* by the tabernacle and by the altar round about, and their cords, and all the instruments of their service, and all that is made for them: so shall they serve. 4:27 At the appointment of Aaron and his sons shall be all the service of the sons of the Gershonites, in all their burdens, and in all their service: and ye shall appoint unto them in charge all their burdens. 4:28 This is the service of the families of the sons of Gershon in the tabernacle of the congregation: and their charge *shall be* under the hand of Ithamar the son of Aaron the priest

## మెరారీయుల సేవ

29 మెరారీయులను వారివారి వంశములచొప్పునను వారి వారి పితరుల కుటుంబముల చొప్పునను లెక్కింపవలెను. 30 ముప్పది యేండ్లు మొదలుకొని యేబదియేండ్ల వరకు వయస్సు కలిగి ప్రత్యక్షపు గుడారములో పనిచేయుటకు సేనగా చేరువారందరిని లెక్కింప వలెను. 31 ప్రత్యక్షపు గుడారములో వారు చేయు పని అంతటి విషయములో వారు, మందిరములో వారు చేయు పని అంతటి విషయ ములో వారు, మందిరపు పలకలను దాని అడ్డ కఱ్ఱలను దాని స్తంభములను 32 దాని దిమ్మలను దాని చుట్టునున్న ప్రకార స్తంభములను వాటి దిమ్మలను వాటి మేకులను వాటి త్రాళ్లను వాటి ఉపకరణములన్నిటిని వాటి సంబంధమైన పనియంతటికి కావలసిన వన్నిటిని వారు మోసి కాపాడవలసిన బరువులను పేర్ల వరుసను లెక్కింపవలెను. 33 మెరారీయుల వంశములు ప్రత్యక్షపు గుడారములో యాజకుడగు అహరోను కుమారుడైన ఈతామారు చేతిక్రింద చేయవలసిన సేవ యిది; అంతే వారు చేయవలసిన సేవ అని చెప్పెను

***The duties of the Merarites.*** 4:29 As for the sons of Merari, thou shalt number them after their families, by the house of their fathers; 4:30 From thirty years old and upward even unto fifty years old shalt thou number them, every one that entereth into the service, to do the work of the tabernacle of the congregation. 4:31 And this *is* the charge of their burden, according to all their service in the tabernacle of the congregation; the boards of the tabernacle, and the bars thereof, and the pillars thereof, and sockets thereof, 4:32 And the pillars of the court round about, and their sockets, and their pins, and their cords, with all their instruments, and with all their service: and by name ye shall reckon the instruments of the charge of their burden. 4:33 This *is* the service of the families of the sons of Merari, according to all their service, in the tabernacle of the congregation, under the hand of Ithamar the son of Aaron the priest

# సేవయు మోతయు జరగించు వారి లెక్క

34 అప్పుడు మోషే అహరోనులు సమాజప్రధానులను కహాతీయులను, అనగా వారి వారి వంశముల చొప్పునను వారివారి
పితరుల కుటుంబముల చొప్పునను ముప్పదియేండ్లు మొదలుకొని35 యేబది యేండ్లవరకు ప్రాయము కలిగి ప్రత్యక్షపఉ గుడారములో
సేవచేయుటకు సేనగా చేరువారందరిని లెక్కించిరి. 36 వారివారి వంశములచొప్పున వారిలో లెక్కింపబడినవారు రెండువేల ఏడు
వందల ఏబదిమంది. 37 ప్రత్యక్షపు గుడారములో సేవచేయ తగినవారని కహాతీయుల వంశములలో లెక్కింపవబడినవారు వీరే;
యెహోవా మోషేచేత పలికించిన మాట చొప్పున మోషే అహరోనులు వారిని లెక్కించిరి. 38 గెర్షోనీయులలో వారివారి వంశముల
చొప్పునను వారివారి పితరుల కుటుంబముల చొప్పునను లెక్కింపబడినవారు, అనగా ముప్పదియేండ్లు మొదలుకొని39 యేబది యేండ్ల
వరకు ప్రాయము కలిగి ప్రత్యక్షపు గుడారములో సేవచేయుటకై సేనగా చేరువాందరరు తమ తమ వంశముల చొప్పునను 40 తమ తమ
పితరుల కుటుంబముల చొప్పునను వారిలో లెక్కింపబడినవారు రెండు వేల ఆరు వందల ముప్పదిమంది. 41 ప్రత్యక్షపు గుడారములో
సేవ చేయతగినవారని గెర్షోనీయులలో లెక్కింపబడినవారు వీరే; యెహోవా నోటిమాటను బట్టి మోషే అహరోనులు వారిని లెక్కించిరి.
42 మెరారీయుల వంశములలో తమ తమ వంశముల చొప్పునను తమ తమ పితరుల కుటుంబముల చొప్పునను లెక్కింపబడినవారు
43 అనగా ముప్పదియేండ్లు మొదలుకొని యేబదియేండ్లవరకు ప్రాయము కలిగి ప్రత్యక్షపు గుడారములో సేవచేయుటకు సేనగా
చేరువారు 44 అనగా తమ తమ వంశముల చొప్పున వారిలో లెక్కింపబడినవారు మూడువేల రెండువందలమంది. 45 మెరారీయుల
వంశములలో లెక్కింపబడినవారు వీరే; యెహోవా మోషేచేత పలికించిన మాటనుబట్టి మోషే అహరోనులు వారిని లెక్కించిరి.
46 మోషే అహరోనులు ఇశ్రాయేలీయుల ప్రధానులును లెకి&కంచిన లేవీయులలో 47 ముప్పదియేండ్లు మొదలుకొని యేబదియేండ్ల
వరకు ప్రాయము కలిగి తమ తమ వంశముల చొప్పునను తమ తమ పితరుల కుటుంబముల చొప్పునను లెక్కింపబడినవారు48 అనగా
ప్రత్యక్షపు గుడారములో సేవయు మోతయు జరగించు నిమిత్తమై చేరువారందరు, అనగా వారిలో లెక్కింపబడిన వారు ఎనిమిదివేల
ఐదువందల ఎనుబదిమంది. 49 యెహోవా నోటిమాట చొప్పున మోషేచేత వారు లెక్కింపబడిరి; ప్రతివాడును తన తన సేవనుబట్టియు
తన తన మోతను బట్టియు యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు వారు అతనివలన లెక్కింపబడిరి.

***The numbers of the serviceable Levites. (34-49)***4:34 And Moses and Aaron and the chief of the congregation numbered the sons of the Kohathites after their families, and after the house of their fathers, 4:35 From thirty years old and upward even unto fifty years old, every one that entereth into the service, for the work in the tabernacle of the congregation: 4:36 And those that were numbered of them by their families were two thousand seven hundred and fifty. 4:37 These *were* they that were numbered of the families of the Kohathites, all that might do service in the tabernacle of the congregation, which Moses and Aaron did number according to the commandment of the LORD by the hand of Moses. 4:38 And those that were numbered of the sons of Gershon, throughout their families, and by the house of their fathers, 4:39 From thirty years old and upward even unto fifty years old, every one that entereth into the service, for the work in the tabernacle of the congregation, 4:40 Even those that were numbered of them, throughout their families, by the house of their fathers, were two thousand and six hundred and thirty. 4:41 These *are* they that were numbered of the families of the sons of Gershon, of all that might do service in the tabernacle of the congregation, whom Moses and Aaron did number according to the commandment of the LORD. 4:42 And those that were numbered of the families of the sons of Merari, throughout their families, by the house of their fathers, 4:43 From thirty years old and upward even unto fifty years old, every one that entereth into the service, for the work in the tabernacle of the congregation, 4:44 Even those that were numbered of them after their families, were three thousand and two hundred. 4:45 These *be* those that were numbered of the families of the sons of Merari, whom Moses and Aaron numbered according to the word of the LORD by the hand of Moses. 4:46 All those that were numbered of the Levites, whom Moses and Aaron and the chief of Israel numbered, after their families, and after the house of their fathers, 4:47 From thirty years old and upward even unto fifty years old, every one that came to do the service of the ministry, and the service of the burden in the tabernacle of the congregation, 4:48 Even those that were numbered of them, were eight thousand and five hundred and fourscore. 4:49 According to the commandment of the LORD they were numbered by the hand of Moses, every one according to his service, and according to his burden: thus were they numbered of him, as the LORD commanded Moses.